# ఎన్నికల ప్రభావం

రచన :
శ్రీ అలపర్తి వెంకటసుబ్బారావు

పంచాయతీబోర్డు ఎన్నికలు దగ్గిరకొచ్చాయ్! చీకటిపడగనే తలుపులు వేసుకొనే వారంతా యిప్పుడు రాత్రి పదకొండు, పండ్రెండు గంటలవరకు బజారులో పిచ్చాపాటి మాట్లాడుకొంటూ కూర్చుంటున్నారు.

రాఘవయ్యనాయుడు...ప్రెసిడెంట్ గావాలని విశ్వప్రయత్నం జేస్తున్నాడు. హరిజనవాడకెళ్ళి, వాళ్ళకుండల్లోని మంచినీళ్ళు త్రాగి వస్తున్నాడు. వాళ్ళ సరసన మంచాలమీద కూర్చుంటున్నాడు. ఇదంతా–తనకు, వాళ్ళపై వున్న ప్రేమను వ్యక్తం జేసుకోడానికే!

అసలు—"కడుపులోలేని ప్రేమ కౌగలించుకుంటే వస్తుందా?" ఈయన ఎంతగా తన పాత్ర నర్థంచేసుకొని, దానిలో పూర్తిగా లీనమై నటిస్తేమాత్రం ఏంలాభం? ఇది ఎన్నికల వేషమని...ఆవేషం చాటున అంతా మోసమేనని, ప్రజలు గ్రహించలేక పోతారా?

కాకుంటే! నిజంగా...పేదసాదపై ప్రేమగలవాడే అయితే; "కష్టదశలో వున్నాను; ఒకబస్తా వడ్లుయివ్వండి! కాయకష్టంజేసి మీ ఋణం తీర్చుకుంటాను" అని అడిగిన నారప్పను, ఎదురుగా బస్తాలమెట్టు కనిపిస్తూ వుండగానే "లేవుపొమ్మన్నాడే?" ఆనాటి కింకా 'ప్రెసిడెంట్' గా పోటీచేయాలన్న వుద్దేశ్యం కలుగలేదేమో!

దీన్నిబట్టి అయినా, రాఘవయ్య నాయుడెంత స్వార్థపరుడో అర్థమయివుంటుంది.

చెంచాయ్ అనే హరిజనుడొకడు, తన పాక కూలిపోయిందని ఒక తాటిచెట్టు యివ్వవలసినదిగా రాఘవయ్యగారినీ కోరాడు. ప్రెసిడెంట్ హోదాలోవున్న సుందరయ్యగారినీ అడిగాడు. ఎవరికివారు, 'చూద్దాంలే!' అంటూనే యింతకాలం నెట్టుకొచ్చారు.

కాని—నిన్నటిరాత్రి...చెంచాయ్ బలే గమ్మత్తుచేశాడు. తట్ట...బుట్ట ముందుగానే బయటికి చేరవేసుకొని, తనకూలిపోయిన పాకకు నిప్పుబెట్టాడు. ఆపాక, మరియొక పదిపాకలను తోడు తీసికొనివెళ్ళింది.

ఇంకేం! గూడెంవాళ్ళకి రాఘవయ్యనాయుడు పక్షంనుంచి, సుందరయ్య పక్షంనుంచి, కావలసినంత సాయంవచ్చింది. ఊర్లో...బియ్యం, పప్పు మొదలైనవి ప్రోగుజేసి అందరికీ అన్నాలు పెట్టించాడు రాఘవయ్యనాయుడు. తాళ్ళతోపులోని తాళ్ళకొట్టించి, తలకొక తాడి చొప్పున పంచియిచ్చాడు సుందరయ్య.

దాంతో చెంచాయ్ గుడిసె స్థిరపడింది. వాడికితెలుసు ఎన్నికల సందర్భంలోగాని నాయకుల దగ్గఱనుంచి సాయం పొందలేమని—

ప్రస్తుత ప్రెసిడెంట్ సుందరయ్య, వాస్తవంగా చాలామంచివాడు. కాని, ఆయనగూడ తన పదవి పోతుందేమోనన్న జంకులో కొన్ని విషయాలలో చూచీచూడనట్లుగా మౌనం దాల్చాడు,

నాగయ్య అను ఒక మధ్య తరగతి కుటుంబీకుడొక స్థలం కొన్నాడు. ఆస్థలం ప్రక్కనే కుమ్మరిపాలెం వున్నది. రాముడనే కుమ్మరి యిల్లు నాగయ్య కొన్న స్థలం ప్రక్కనే వుంది. నాగయ్య ఆ స్థలం కొనేటప్పుడు ఆ స్థలంలోగుండా తనకు బాట యిస్తానన్నాడు అంటాడు రాముడు, లేదంటాడు నాగయ్య దాని దగ్గర యిద్దరికీ విరోధం ప్రబలింది. నాగయ్య ఆ స్థలంలో గొడ్లచావిడి వేశాడు. రాముని భార్య సుబ్బి, కాకి మీద పిల్లి మీద బెట్టి నాగయ్యనెప్పుడూ తిట్టిపోస్తూవుంటుంది.

నాగయ్యకు సుందరయ్యగారంటే అమిత విశ్వాసం. ఆయన మాట మీదనే పోతుంటాడు, నాగయ్య తండ్రికూడ సుందరయ్యగారి తండ్రికి నమ్మినబంటు, నాగయ్య సుందరయ్యగారికి, చోటును గూర్చి తనకు కుమ్మరి రాముడికి వచ్చినతగాదా వివరంగా చెప్పాడు. ఈవిషయం తేల్చవలసినదిగా కోరాడు. కాని —యిప్పుడీ కేసు విషయం ప్రస్తావిస్తే; తనకొచ్చే కుమ్మరిపాలెం వోట్లు ప్రతిపక్షానికి పోతాయేమోనన్న జంకుతో సుందరయ్యగారు "మాట్లాడదాంలే!" అంటూ నాగయ్యనింటికి పంపివేశాడు నాటికి.


1X81 31,000 టాన్సిల్సు కేసులకుపైగా నయము చేయబడినవి

**Tonsillitis?** ***Operation will ruin her voice***




Surgical removal of the 'Tonsils' has often spoiled the sweetness of the voice. Try this safe cure which won't affect the voice.

'Tonsinol' pills taken internally and throat painted with the special 'Tonsinol' solution cures the enlarged and septic tonsils permanently. No relapses. Many doctors have acclaimed it as the most radical treatment.

Try 'Tonsinol' before you resort to surgical operation.

**TONSINOL**

**CURES ENLARGED AND SEPTIC TONSILS WITHOUT OPERATION.**

40 days' course Rs. 9/-
20 days' course Rs. 5/-

*Available at all chemists or write direct to*

**TONSINOL LABORATORY**
**53, Govindappa Naick St., G. T. Madras 1.**

అన్ని మందుల షాపులోను దొరకును

SISTA'S TL-3

20 సంవత్సరములుగా ప్రఖ్యాతి గాంచిన

టాన్సినాల్

గొంతు కండలను ఆపరేషన్ లేకయే శాశ్వతముగా మాన్పును.

40 రోజులకు 9-0-0
20 రోజులకు 5-0-0

నాష్ట్రినాల్

ముక్కులో కండలు మొదలైన వ్యాధులను ఆపరేషను లేకుండ నయము చేయును.

పెద్ద బుడ్డి 4-8-0
చిన్న బుడ్డి 2-8-0

వి. పి. చార్జీ నేడు ఆర్డరుతో అర్ధసొమ్ము అడ్వాన్సుగా పంపాలి.

డాక్టర్ డి. అప్పారావు, ఎల్. ఐ. ఎమ్. (రిజిస్టర్డు.)
టాన్సినాల్ లేబరేటరీ
53, గోవిందప్ప నాయక్ వీధి, మదరాసు-1.

కాని—ఒక రోజున కుమ్మర్లు నాగయ్యా మీాదికి కర్రలు దీసుకుదూకారు. నాగయ్యా గబగబా పరుగెత్తుకుంటూ సుందరయ్యాగారి దగ్గరికొచ్చి "బాబూ! కుమ్మర్లు కర్రలు దీసుకొని నామీాదికొచ్చారు. ఒకసారి మీారు వచ్చి ఆవిషయం తేల్చేశెయ్యండి!"అని ప్రార్థించాడు.

సుందరయ్యాగారికిది విషమసమస్య అయింది "మ్రింగమంటే కప్పకు కోపం. విడువమంటే పాముకు కోపం". ఎలా? చివరకి మెల్లగా, "పోనీ—బీదవాళ్ళు...ఏదో ఆకాస్త దారీ వదలరాదు!"అన్నాడు సుందరయ్యా. నాగయ్యా బిత్తరపోయాడు—ఆ తీర్పుకు. కాని వెంటనే "మీారుగూడా ఆలాగే అంటున్నారా?" అన్నాడు దీనంగా. "కాక కర్రల మధ్య నిలబడి బుర్ర పగుల గొట్టించుకోమంటావా?" కొంచెం కోపంగా అన్నాడు సుందరయ్యా అంతామాటా?...మీారు వచ్చి మాట్లాడితే, కుమ్మర్లు కుక్కిన పేరుల్లా అయిపోతారు" అన్నాడు తిరిగి నాగయ్యా. "యిప్పుడు... కుమ్మర్లుగాదుగదా వీధిన బోయే కుంటి కుక్కగూడ నా మాటకు లక్ష్యపెట్టదు. శక్తివుంటే చూసుకో!" తేల్చి చెప్పాడు సుందరయ్యా. ఎన్నికల రోజుల్లో, న్యాయానికి చోటువుండదని తెలియని నాగయ్యా, మెల్లగా యింటి దారి పట్టాడు.

తరువాత కొద్ది రోజులకే ఎన్నికలు జరిగాయ్! హరిజనులు తమ వోట్లు యిరుపక్షాలవారికీ వేశారు. కుమ్మర్లు సుందరయ్యాగారికి వేశారు, అందుచేతనే సుందరయ్యా తిరిగి ప్రెసిడెంట్ అయ్యాడు.

నాగయ్యా తన ఓటును సుందరయ్యాకే వేశాడు. కాని—సుందరయ్యా మాత్రం యిప్పటికీ నాగయ్యా చోటు విషయం తీర్పు చెప్పలేదు. కుమ్మర్లు కాలు ద్రువ్వడం మానలేదు.

ఏదెలావున్నా, మధ్య తరగతి కుటుంబీకుడైన నాగయ్యా మీాద ఎన్నికల ప్రభావం బాగా పని జేసింది.

---

# వైవాహిక శోభ

ఆయుర్వేదాశ్రమం మేనేజింగ్ డైరెక్టరు డాక్టర్ డి. గోపాలాచార్లు గారు తమ సోదరి మణియైన సౌభాగ్యవతి లలితను చి॥ టి. కె. రాధాకృష్ణకి ఇచ్చి జూన్ 10వ తేదీన త్యాగరాయనగర్‌లోని 79, గోపతినారాయణస్వామి రోడ్ భవనంలో వైభవోపేతంగా వివాహం జరిపించారు. వధువు ఆయుర్వేదాశ్రమం వ్యవస్థాపకులైన డా॥ డి. దేశికాచార్లుగారి పుత్రిక. వరుడు మైసూరులోని న్యాయవాదులైన శ్రీ టి. కృష్ణ అయ్యంగార్ కనిష్ట పుత్రుడు; బాంబే పి. డబ్ల్యు. డి. లో ఇంజనీర్ పదవి నిర్వహిస్తున్నారు. జూన్ 10-వ తేది సాయంకాలం 5-45 గంటలకు జరిగిన అతిథిసత్కారానికి పురప్రముఖులు చాలామంది విచ్చేసి నూతన దంపతులకు శుభాశీస్సులను అందజేశారు. అనంతరం శ్రీమతి ఎమ్. ఎల్. వసంతకుమారి పాటకచ్చేరి జరిగింది.

నూతన దంపతులకు శుభాశీర్వాదాలను 'కథాంజలి' అందిజేస్తున్నది.